నేడు రైతుల మహాధర్నా

మల్యాల, నవంబర్ 4: వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ మండల రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో మల్యాల మండల ఎక్స్‌రోడ్ చౌరస్తాలో రైతులతో కలిసి మంగళవారం మహాధర్నా చేపట్టనున్నట్లు రెడ్డి సంఘం నాయకుడు భూమారెడ్డి సోమవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. రైతు సంఘం, కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా ధర్నాలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

పామూరు బస్ సర్వీస్ పునఃప్రారంభం

మెట్‌పల్లి, నవంబర్ 4: మెట్‌పల్లి నుంచి కనిగిరి మీదుగా పామూరుకు వెళ్లే బస్ సర్వీస్ కొంతకాలంగా నిలిచిపోగా, సోమవారం పునఃప్రారంభమైంది. మెట్‌పల్లి నుంచి సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్‌ను స్థానిక డిపో మేనేజర్ దేవరాజు ప్రారంభించారు. రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉన్నందున ఈ బస్సు సర్వీస్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల, నవంబర్ 4: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో పట్టణంలోని మాదాపూర్ కాలనీ, హాజీపూర కాలనీ, సాయిరాంపురకాలనీ, సాయిబాబా గుడి ఏరియా, వెంకట సాయినగర్ కాలనీ, డీ-40 కెనాల్ ఏరియా, రహమత్‌పుర కాలనీల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని విద్యుత్ ఏఈ శ్యాం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించాలన్నారు.

స్మార్ట్ టీవీ బహూకరణ

ధర్మపురిరూరల్, నవంబర్4: రాజారాం ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు (2001-02లో ఎస్సెస్సీ బ్యాచ్) రూ.30వేల విలువైన స్మార్ట్ టీవీని సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా వారిని టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఇక్కడ హెచ్ఎం శ్రీనివాస్, వెంకటరమణ ఉన్నారు.

పెగడపల్లి: పోలీసుల అదుపులో మండల మాజీ సర్పంచులు

ఇబ్రహీంపట్నం: పోలీసులు అదుపులో మాజీ సర్పంచులు

మేడిపల్లి: మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన ఎస్ఐ శ్యామ్‌రాజ్

మాజీ సర్పంచుల అరెస్ట్

- 'పోరుబాట'కు తరలివెళ్లకుండా అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచుల డిమాండ్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ పోరుబాటకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సోమవారం వారు పోరుబాటకు వెళ్లకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేశామని, బిల్లులు ఇంకా చెల్లించకపోవడంతో ఇప్పటికే పలువురు అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్నారని మాజీ సర్పంచులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

మల్యాల, నవంబర్ 4: పోరుయాత్రకు వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బద్ధం తిరుపతిరెడ్డి, గడ్డం మల్లారెడ్డి, ఆకుల నగేశ్, రౌతు రవివర్మ, తిరుపతి, గొడుగు కుమారస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్ తదితరులున్నారు.

ధర్మపురి, నవంబర్4: ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు. అరెస్ట్‌అయిన వారిలో మాజీ సర్పంచులు కుడిక్యాల మహేశ్, ఎన్నం లక్ష్మారెడ్డి, కాల్ల శేఖర్, మొండయ్య, తిరుపతి, శ్రీనివాస్, రాజేశ్ ఉన్నారు.

సారంగాపూర్, నవంబర్ 4: బీర్‌పూర్ మండలంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నల్లమైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్, మేసు ఏసుదాసును పోలీసులు అరెస్ట్ చేసి పోస్స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ ఎస్ఐ కుమారస్వామి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, నవంబర్ 4: మండల మాజీ సర్పంచులను ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. ఇక్కడ సర్పంచులఫోరం మండల మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచులు, నేతలు లక్ష్మణ్, శ్రీనివాస్, రవీందర్, ఆనందం, మల్లేశం ఉన్నారు.

వెల్గటూర్, నవంబర్ 4: పోరుబాటకు బయలుదేరిన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బోడకుంటి రమేశ్, మేర్గు కొమురయ్య, చల్లూరి రాంచందర్, గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కొప్పుల విద్యాసాగర్, బాలసాని రవిగౌడ్, తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 4: పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని మాజీ సర్పంచులు ఆరోపించారు. వివిధ గ్రామాల నుంచి చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మాజీ సర్పంచులను ఉదయం అదుపులోకి తీసుకున్నారు.

మల్యాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

మల్లాపూర్, నవంబర్ 4: పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లను ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వేకువజామున అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మాజీ సర్పంచులు నినదించారు. ఇక్కడ మాజీ సర్పంచులు మైదాస్ శ్రీనివాస్, భూక్యా గోవిందనాయక్, సయ్యద్ హైదర్, నేతలు బద్ధం కమలాకర్ రెడ్డి, బొడ్డు రాజేశ్, సురేందర్, రాజన్న, ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 4: పోరుబాట కోసం హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమైన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు ఆకుల రాజరెడ్డి, బద్ధం శేఖర్, నాయకులు చౌట్‌పల్లి అంజయ్య, బద్ధం రాజేశ్ ఉన్నారు.

మేడిపల్లి, నవంబర్ 4: పోరుబాటకు వెళ్లేందుకు సిద్ధమైన మాజీ సర్పంచులు గాజోజి చారి, ఈర్నాల సంపత్‌కుమార్, నాయకులు ఆదె లక్ష్మీరాజం, బత్తుల రమేశ్, చెక్కపల్లి రఘు, నాంచారి రాజేందర్‌ను ఎస్ఐ శ్యామ్‌రాజ్ అరెస్ట్ చేశారు.

అరెస్ట్‌లు సరికాదు

కోరుట్ల రూరల్, నవంబర్ 4: గ్రామాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్‌లు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ పేర్కొన్నారు. నిరసన దీక్షకు బయలుదేరిన మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పిడుగు సందయ్య, వనతడుపుల అంజయ్య, చెప్యాల నర్సయ్య, నూత్‌పెల్లి ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

కోరుట్ల రూరల్: పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

మాజీ సర్పంచుల అరెస్ట్ ఖండిస్తున్నాం

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, నవంబర్ 4: పెండింగ్ బిల్లులు కోసం పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను ప్రభుత్వం అరెస్ట్ చేయడాన్ని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, సీఎంను కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే సర్పంచులను అడ్డుకోవడం, నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతోందన్నారు. ప్రజాపాలనలో ప్రశ్నిస్తే అరెస్ట్‌లు చేయడమేంటని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటే గ్రామానికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా? అని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లింపు చేయకుండా ప్రభుత్వం వేధిస్తోందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి, పారిశుధ్యం పడకేసిందన్నారు. మాజీ సర్పంచుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని భేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

జగిత్యాల, నవంబర్ 4: అర్హులందరికీ రుణమాఫీ చేయాలని మొగిలిపేట గ్రామ రైతులు సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూ, మొగిలిపేటలోని కెనరా బ్యాంక్‌లో తాము పంట రుణం తీసుకున్నామని, రుణమాఫీ మిస్ కావడంతో తాము అనర్హులమైనట్లు తెలిపారు. వెంటనే విచారణ జరిపి తమకు రుణాలు మాఫీ అయ్యేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీవన్‌రెడ్డి మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నర్సరీల్లో నాణ్యమైన మొక్కలు పెంచాలి

పెగడపల్లి, నవంబర్ 4: నర్సరీల్లో నాణ్యమైన మొక్కలను పెంచాలని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి సౌమ్య సూచించారు. సోమవారం నందగిరి వన నర్సరీలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. విత్తనాల ఎంపిక, మొక్కలకు అంట్లుకట్టే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో మహెందర్, ఏపీవో అనిల్‌కుమార్, ఈసీ రమాపతి, టీఏలు నాని, రాజేశం, జీపీ కార్యదర్శులు, ఎఫ్ఏలు ఉన్నారు.

నవజాత శిశువు తారుమారు

జగిత్యాల అర్బన్, నవంబర్4: జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్‌లో సోమవారం నవజాత శిశువు తారుమారైంది. వివరాలిలా ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం జగిత్యాలకు చెందిన ప్రసన్న అనే గర్భిణి దవాఖానలో చేరి మగశిశువు జన్మనిచ్చింది. సోమవారం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో శిశువుతో సహా ఇంటికి చేరింది. ఈ క్రమంలో దవాఖాన నుంచి సదరు మహిళకు ఫోన్‌వచ్చింది. శిశువు మారిందని, దవాఖానకు వచ్చి మీ శిశువును తీసుకెళ్లాలని చెప్పడంతో కంగారుగా హాస్పిటల్‌కు చేరుకున్నారు. ప్రసన్న తన దగ్గర ఉన్న శిశువును అప్పగించి తన శిశువును తీసుకెళ్లింది. అయితే డిశ్చార్జ్ సమయంలో పిల్లల వైద్య నిపుణుల వద్ద శిశువుకు వైద్య పరీక్షలు చేయించే సమయంలో ఇలా జరిగిందని వైద్యులు తెలిపారు.

'పాలంబాట'పై అవగాహన

జగిత్యాల రూరల్, నవంబర్ 4: పొలాస గ్రామంలో సోమవారం జగిత్యాల డివిజన్ ఇంజినీర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు స్టాటర్ బాక్స్‌కు కెపాసిటర్ బిగించుకుంటే మోటర్, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా ఉంటాయని రైతులకు అవగాహన కల్పించారు.

వడ్ల కొనుగోళ్లు ప్రారంభించాలి

కోరుట్ల, నవంబర్ 4: ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు అవుతున్నా.. ఇప్పటి వరకు ఒక్క ధాన్యం గింజ కూడా కొనలేదని మండిపడ్డారు. బోనస్ మాట దేవుడెరుగు.. పండించిన పంటను కొనకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇక్కడ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, సనావొద్దీన్, గంగాధర్ ఉన్నారు.

పెద్దాపూర్‌లో వైద్య శిబిరం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 4: పెద్దాపూర్‌లో పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. మూడోరోజు సోమవారం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం భూసార పరీక్షలు నిర్వహించి, వాటి వివరాలను రైతులకు అందజేశారు. ఇక్కడ ఆరోగ్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ శిబిరం అధికారులు డాక్టర్ యెల్లాగౌడ్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ ప్రజ్ఞ, తదితరులు ఉన్నారు.

మేడిపల్లిలో గంజాయి విక్రేత అరెస్ట్

మేడిపల్లి, నవంబర్ 4: గంజాయి విక్రేతను అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం విలేకరులతో వివరాలు వెల్లడించారు. జగిత్యాల పట్టణానికి చెందిన సయ్యద్ యూసుఫ్ అలియాస్ ఫహద్ హైదరాబాద్‌లో ఉంటూ తండ్రి జాహేద్‌అలీకి బిజినెస్‌లో సాయం చేస్తున్నాడు. గల్లీ కుర్రాళ్లతో ఏర్పడిన పరిచయంతో గంజాయి సేవించేందుకు అలవాటు పడ్డాడు. జగిత్యాలలో గంజాయి అమ్ముతున్న పైసాల్‌తో పరిచయం పెంచుకున్నాడు. చుట్టుపక్కల గ్రామాల్లో గంజాయి అమ్మి ఆదాయం సంపాదించాలని భావించాడు. ఈ క్రమంలో గంజాయి విక్రయించేందుకు వెళ్తున్నాడనే సమాచారం మేరకు సోమవారం మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్ వద్ద సయ్యద్ యూసుఫ్‌ను కోరుట్ల సీఐ సురేశ్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ శ్యామ్‌రాజ్, సిబ్బంది అరెస్ట్ చేశారు. 165గ్రాముల గంజాయితోపాటు రూ.2వేల నగదు, స్కూటీ, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

కథలాపూర్, నవంబర్ 4: మండల కేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్ విద్యార్థి చెదలు వరుణ్ (పదో తరగతి) రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఆకుల రంజిత్ సోమవారం తెలిపారు. వరుణ్‌ను పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, హెచ్ఎం ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు అభినందించారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 4: ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా మాదాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి బత్తిని రసజ్ఞ (పదో తరగతి) హైజంప్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు హెచ్ఎం కంఠాల నవీన్, పీఈటీ బందెల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థినిని పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు అభినందించారు.

ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు..

మేడిపల్లి, నవంబర్ 4: భీమారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు తాల్క దీపిక, ఉదగిరి అనూహ్య, జవ్వాజి మారిక, బైరా మధుప్రియ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం జవ్వాజి అశోక్, పీఈటీ పెసరి తిరుమలేశ్ తెలిపారు. సోమవారం క్రీడాకారులను మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఎస్ఎంసీ చైర్మన్ డిండిగాల లావణ్య, నాయకులు చెక్కపల్లి రఘు, బసవరాజుల రాజు, నాంపల్లి లక్ష్మీనర్సయ్య, టీచర్లు ప్రసాద్, శ్రీధర్, నజీమా సాహీబా, అఫ్సర్, నరేందర్, జయశ్రీ, రమేశ్, నిలీమ, సంధ్యారాణి, రాణి, నవ్య ఉన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల, నవంబర్ 4: మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా పులి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రామిడి సతీశ్, కోశాధికారిగా కొండూరి ప్రవీణ్, ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా దీకొండ ఆనందం, అధికార ప్రతినిధిగా చెన్నూరి గంగాధర్, గౌరవాధ్యక్షుడిగా బాలరాజు నర్సింహరెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్యాల మారుతి, శ్రీమంతుల చంద్రమౌళి, సహాయ కార్యదర్శులుగా రొక్కం రాజేందర్‌రెడ్డి, సురుగు సుదర్శన్. సంయుక్త కార్యదర్శులుగా మొగిలిపాలెం శ్రీనివాస్, పొతుగంటి నరేశ్, ప్రచార కార్యదర్శిగా తుపాకుల రాజ్‌కుమార్, మీడియా విభాగం నుంచి బర్ల నరేశ్, సలహాదారులుగా రఘునందన్, గుంటుక మధుసూదన్, ఆంజనేయులు, లింగంకుమార్‌ను ఎన్నుకున్నారు.

గుంతలు పూడ్చాలి

మల్యాల, నవంబర్ 4: మ్యాడంపల్లి గ్రామంలో రహదారి పక్కనే ఉన్న కల్వర్టు వద్ద రోడ్డుపై గుంతలు పూడ్చాలని గ్రామ యువకులు కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇక్కడ చీకట్ల రవీందర్, బాసవేని విష్ణు, అమరేందర్, రాజేందర్, తదితరులు ఉన్నారు

ధర్మపురి: గోదావరిలో దీపాలు వదులుతున్న భక్తులు

ఇబ్రహీంపట్నం: వేములకుర్తిలో శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

జగిత్యాల: అన్నప్రసాదంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

ఆలయాలకు కార్తీక శోభ

జగిత్యాల/ ధర్మపురి/మారుతీనగర్/ఇబ్రహీంపట్నం, నవంబర్ 4: జిల్లాలోని ఆలయాలకు కార్తీక శోభ సంతరించుకున్నది. కార్తీక మాసం సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి.. కార్తీక దీపాలు వెలిగించారు. మెట్‌పల్లి పట్టణంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొందరు మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులను తీర్చుకోగా, మరికొందరు వేద పండితులకు దీపదానం చేశారు. ధర్మపురి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో స్నానాలాచరించి, నదిలో దీపాలను వదిలి సంకల్పాది పూజలు చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక, పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు భోగ గంగాధర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు అనురాధ, తదితరులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఒడి బియ్యం మొక్కులు చెల్లించుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలోని పురాతన మహాదేవుని శివాలయంలో మహిళలు 365, 1008 వత్తులను పలురకాల పిండితో తయారు చేసి దీపోత్సవ వేడుకలు చేపట్టారు. వేడుకకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, నవంబర్4: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించిన వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా రూరల్ మండల కార్యదర్శి నితిన్ మచ్చ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ, హాస్టళ్లను జిల్లా స్థాయి అధికారులు కనీస పర్యవేక్షించడం లేదన్నారు. కూరగాయలు వంట సామగ్రిలో నాణ్యత లోపిస్తున్నాయని, హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీసీ గర్ల్స్ హాస్టళ్లలో సరైన టాయిలెట్స్ లేవన్నారు. అదేవిధంగా పోలీస్ హెడ్‌క్వార్టర్‌ను ఖాళీ చేయించి సదరు బిల్డింగ్‌ను ఎస్టీ హాస్టల్‌కు కేటాయించాలన్నారు. విద్యార్థులకు దుప్పట్లు అందించాలన్నారు. జగిత్యాలలోని ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇక్కడ సహాయ కార్యదర్శి తోట రాజేశ్, ప్రణయ్, అరుణ్‌కుమార్, నరేశ్, రాకేశ్ ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 4: వేంపేట శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సోమవారం రాత్రి పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సుమారు 20 క్వింటాళ్ల బియ్యాన్ని ఖానాపూర్‌కు తరలిస్తుండగా, సంబంధిత వాహనాన్ని ఎస్ఐ రాజుతో కలిసి పట్టుకొని మెట్‌పల్లి ఠాణాకు తరలించినట్లు తెలిపారు. డ్రైవర్‌పై ఎస్‌హెచ్‌వో చిరంజీవి కేసు నమోదు చేశారన్నారు. అలాగే బియ్యం తరలిస్తున్న ఆటోను కోర్టుకు అప్పగించనున్నట్లు తెలిపారు.

ధాన్యం తూకం వెంటనే ప్రారంభించాలి

పెగడపల్లి, నవంబర్4: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే తూకం ప్రారంభించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆదేశించారు. మండల కేంద్రంతోపాటు ఐతుపల్లిలోని కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యంను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. తూకంలో మోసానికి పాల్పడితే చర్యలుంటాయన్నారు. ఇక్కడ డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, మార్కెటింగ్ డీఎం జితేంద్రప్రసాద్, డీసీవో మనోజ్‌కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ శ్రీనివాస్, సెర్ప్ ఏపీఎం సమత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయికిరణ్, సీఈవో గోపాల్‌రెడ్డి ఉన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల అర్బన్, నవంబర్4: ఎన్యుమరేటర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గౌతమ్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని మెప్మా భవనంలో ఎన్యుమరేటర్లకు సోమ శిక్షణ నిర్వహించారు. ప్రతి ఇంటిలోని వ్యక్తుల వివరాలతో పాటు ఆర్థిక, విద్యా ఉపాధి తదితర అంశాలను కులంకుశంగా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 4: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి సర్వేపై ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. సర్వే తప్పులేకుండా పారదర్శంగా చేపట్టాలని సూచనలిచ్చారు. ఇక్కడఎంఈవో నరేశం, ఎంపీవో కృపాకర్, నయాబ్ తహసీల్దార్ విష్ణు, అధికారులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్4: మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎండీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేపై ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ తహసీల్దార్ ప్రసాద్, ఎంఈవో బండారి మధు, ఏపీఎం శంకర్, అధికారులు ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 4: మండల పరిషత్ కార్యాలయంలో 'కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే'పై ఎన్యుమరేటర్లకు శిక్షణ నిచ్చారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

జగిత్యాల అర్బన్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెగడపల్లి, నవంబర్ 4: మండల కేంద్రంలోని రైతు వేదికలో కులగణనపై ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 6 నుంచి చేపట్టనున్న కులగణన సర్వేను తప్పులేకుండా చేపట్టాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, డీటీ రాజశేఖర్, ఏఈ శంషేర్‌అలీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

సారంగాపూర్, నవంబర్4: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంటింటి కుటుంబ సర్వేపై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ జమీర్, ఎంపీవో శశికు